ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 16.09.2024 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రపంచంలో మూడు అగ్ర అర్థ వ్యవస్థలో ఒకటిగా భారత్ ను నిలబెట్టేందుకు 140 కోట్ల మంది భారతీయులు కృతనిశ్చయంతో కృషి చేస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు చెప్పారు.
2. జమ్మూ కశ్మీర్ లో శాసనసభ ఎన్నికల మొదటి విడతకు ప్రచారం ఈరోజుతో ముగియనుండడంతో చివరి నిమిషం ప్రచారం ఉధృతంగా జరుగుతోంది.
3. కోల్ కతాలోని ఆర్జీకర్ మెడికల్ కళాశాల జూనియర్ డాక్టర్ అత్యాచారం ,హత్య కేసుపైన సుప్రీంకోర్టు రేపు విచారణ కొనసాగిస్తుంది.
4. మహమద్ ప్రవక్త జన్మదినమైన మీలాద్ ఉన్ నబి పండుగని ఈరోజు దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నారు.
5. చైనాలో జరుగుతున్న ఏషియన్ ఛాంపియన్స్ ట్రోఫీ హాకీ 2024 సెమీఫైనల్ మ్యాచ్లో భారత్ ఈరోజు సౌత్ కొరియాతో తలపడుతుంది.

**DAY PM GUJRAT**: ప్రపంచంలో మూడు అగ్ర అర్థ వ్యవస్థలో ఒకటిగా భారత్ ను నిలబెట్టేందుకు 140 కోట్ల మంది భారతీయులు కృతనిశ్చయంతో కృషి చేస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు చెప్పారు. గుజరాత్ గాంధీ నగర్ లోని మహాత్మ మందిర్లో నాలుగ భౌగోళిక పునర్ వినియోగ పెట్టుబడిదారుల సమావేశం రీఇన్వెస్ట్ లో ప్రారంభ ఉపన్యాసం చేస్తూ ఆయన ... ప్రస్తుతం 2047 నాటికి భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా నిలబెట్టడమే మన కార్యాచరణ ప్రణాళిక అని చెప్పారు . ఈ ప్రణాళిక ముందస్తు స్వరూపం మూడవ పదవీకాలం మొదటి 100 రోజుల్లో తాము తీసుకున్న నిర్ణయాల్లో గోచరిస్తుందని ప్రధానమంత్రి అన్నారు. గుజరాత్ లో పర్యటిస్తున్న ప్రధానమంత్రి అహ్మదాబాద్ మెట్రోలో రెండో దశను కూడా ఆయన ఈరోజు జెండా ఊపి ప్రారంభిస్తారు . ఈ మెట్రో రైలు ఆహ్మదాబాద్ నుంచి గాంధీనగర్ గిఫ్ట్ సిటీకి నడుస్తుంది . అనంతరం ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన లబ్ధిదారులతో ఆయన ముచ్చటిస్తారు . 8 వేల కోట్ల రూపాయలకుపైగా విలువ చేసే వివిధ ప్రాజెక్టులకు నరేంద్ర మో దీ శంకుస్థాపనలు , ప్రారంభోత్సవాలు

చేస్తారు. అహ్మదాబాద్ కి బుచ్కి మధ్య తొలి మెట్రో రైలు కూడా ఉంది . నాలుగవ రీ ఇన్వెస్ట్ భౌగోళిక పునర్వినియోగ ఇంధన సదస్సు ప్రదర్శనను కేంద్ర పునర్వినియోగ నూతన ఇంధన శాఖ మంత్రిత్వ శాఖ నిర్వహిస్తోంది. పునర్వినియోగ రంగంలో తయారీ వినియోగం విషయంలో మన దేశం సాధించిన చెప్పుకోదగ్గ ప్రగతిని ఈ సదస్సులో ప్రముఖంగా ప్రదర్శిస్తారు. కేంద్ర నూతన పునర్వినియోగ ఇంధన మంత్రి ప్రహ్లాద్ జోషి గుజరాత్ ముఖ్యమంత్రి ఉపేంద్ర పటేల్ ప్రారంభోత్సవంలో పాల్గొంటారు . మూడు రోజుల ఈ సదస్సులో 40కి పైగా సెషన్లు జరుగుతాయి. ఆర్థిక వనరుల సమీకరణ గ్రీన్ హైడ్రోజన్ భవిష్య ఇంధన పరిష్కారాలు మొదలైన అనేక అంశాలపై ప్రత్యేక చర్చలు జరుగుతాయి. 140 దేశాలకు చెందిన 25 వేల మందికిపైగా ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొంటారు . జర్మనీ , ఆస్ట్రేలియా , డెన్మార్క్ , నార్వే భాగస్వామ్య దేశాలుగా పాల్గొంటుండగా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక , మధ్యప్రదేశ్ , మహారాష్ట్ర , రాజస్థాన్ , తెలంగాణ , ఉత్తర ప్రదేశ్ భాగస్వామ్య రాష్ట్రాలుగా పాల్గొంటున్నాయి. ఈ సందర్భంగా జరిగే ప్రదర్శనలు పునర్వినియోగ ఇంధన రంగంలో ప్రభుత్వ , ప్రైవేటు రంగ కంపెనీలు అంకుర పరిశ్రమలు , భారీ పరిశ్రమల తరఫున అత్యాధునిక సృజనాత్మక ఆవిష్కారాలను ప్రదర్శిస్తారు. ఈనెల 18వ తేదీన జరగనున్న ముగింపు సమావేశంలో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. **NSD**

**PM SOMANATH TRUST :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న గాంధీనగర్ లో శ్రీ సోమనాథ్ ట్రస్ట్ సమావేశానికి అధ్యక్షత వహించారు. ప్రపంచ ప్రఖ్యాత సోమనాథ ఆలయంలో యాత్రికులకు భక్తులకు వివిధ సౌకర్యాలు కల్పించడంపై కొత్త మార్గాలను ఈ సమావేశంలో అన్వేషించామని మోదీ ఎక్స్ అకౌంట్లో పేర్కొన్నారు. అంతకుముందు ఆయన రెండు రోజుల పర్యటన కోసం గుజరాత్ చేరుకున్నారు. **NSD**

**J&K – CAMPAIGN:** జమ్మూ కాశ్మీర్ శాసనసభ ఎన్నికల్లో మొదటి విడతకు ప్రచారం ఈరోజు ముగుస్తుంది. ఏడు జిల్లాల్లో ఉన్న 24 నియోజకవర్గాల్లో మొదటి దశలో ఈనెల 18వ తేదీన పోలింగ్ జరుగుతుంది. దోడా, కిష్త్వార్, రాంబాన్, అనంత్ నాగ్ , పుల్వామా, కుల్గామ్, సోఫియాన్ జిల్లాల్లో ఈ నియోజకవర్గాలు ఉన్నాయి. రెండో విడత పోలింగ్ ఈనెల 25వ తేదీన, మూడో విడత పోలింగ్ అక్టోబర్ ఒకటో తేదీన జరుగుతాయి. ఓట్ల లెక్కింపు అక్టోబర్ 8వ తేదీన చేపడతారు . జమ్మూ కాశ్మీర్ శాసనసభలో 90 స్థానాలు ఉండగా .. 74 జనరల్ స్థానాలు , 7 షెడ్యూల్డ్ కులాలకు , 9 షెడ్యూల్డ్ తెగలకు రిజర్వ్ స్థానాలు ఉన్నాయి. మొదటి విడత ఎన్నికలకు ప్రచారం పూర్తి స్థాయిలో జరుగుతుంది. సినీయర్ బీజేపీ నాయకుడు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు చేనాబ్, లోయలో, రాంబాన్ , కిష్త్వార్ ప్రాంతాల్లో ఎన్నికల సభల్లో

పాల్గొంటారు. మొదటి విడతలో ఎనిమిది స్థానాల్లో ఎన్నికలు జరుగుతాయి. హర్యానాలో ఒకే విడతలో జరిగే ఎన్నికలకు కూడా ప్రచారం ఊపందుకుంది. 90 మంది సభ్యుల శాసనసభకు అక్టోబర్ 5వ తేదీన పోలింగ్ జరుగుతుంది. నిన్న కర్నాల్ లో విలేఖరులతో మాట్లాడుతూ హర్యానా ఎన్నికల ఇంఛార్జ్ బీజేపీ నాయకుడు ధర్మేంద్ర ప్రదాన్.. రాష్ట్రంలో BJP ప్రభుత్వం రైతులు, యువజనుల శ్రేయస్సు కోసం గత పదేళ్లుగా పని చేసిందని చెప్పారు. **NSD**

**SC - R.G. KAR:** కోల్ కతాలోని ఆర్జీకర్ మెడికల్ కళాశాల జూనియర్ డాక్టర్ అత్యాచారం,హత్య కేసు పైన సుప్రీంకోర్టు రేపు విచారణ కొనసాగిస్తుంది . ఆ ర్జీకర్ ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలో గత నెల ఒక జూనియర్ డాక్టర్ పై అత్యాచారం ,హత్య అనంతరం సుప్రీంకోర్టు ఈ కేసును విచారణకు చేపట్టింది . ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ DY చంద్రచూడ్ అధ్యక్షతన గల ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం సీబీఐ ఈ కేసులో సమర్పించిన తాజా నివేదికను పరిశీలిస్తుంది . అంతకుముందు ఆ ర్జీకర్ వైద్య కళాశాల మాజీ ప్రిన్సిపల్ సందీప్ కోసం తలా పోలీస్ స్టేషన్ మాజీ ఆఫీసర్ ఇన్చార్జ్ అభిజిత్ మండల్ ను సీబీఐ నిన్న అరెస్టు చేసింది. జూనియర్ డాక్టర్ మృతదేహాన్ని ఆసుపత్రి ఆవరణలో సెమినార్ హాల్లో కనుగొన్నప్పుడు తల పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ మండల్ ఉన్నారు. అంతకుముందు సీబీఐ ఆర్థిక అవకతవకలకు సంబంధించి సందీప్ కోసం అరెస్టు చేసింది . గతవారం జరిపిన విచారణలో సుప్రీంకోర్టు ఈనెల 17వ తేదీ కల్లా తాజాగా స్టేటస్ రిపోర్ట్ సమర్పించాలని ఆదేశించింది. కోల్ కతా ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్ పైన అత్యాచారం ,హత్య కేసు అత్యంత దారుణమని, దేశవ్యాప్తంగా డాక్టర్ల భద్రతకు సంబంధించి ముఖ్యమైన ప్రశ్నలు లేవనెత్తుతోందని సుప్రీంకోర్టు పేర్కొంది. **NSD**

**BANDI SANJAY:** కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనిషన్ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవంపై ఏర్పాటైన ఫొటో ప్రదర్శనను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ప్రదర్శనలో కొమురం భీం, చాకలి ఐలమ్మ, స్వామి రామనందతీర్థ, కొండా లక్ష్మణ్ బాపూజీ , బూర్గుల రామకృష్ణారావు వంటి స్వాతంత్ర్య యోధుల పాత్రను , పరకాల ఊచకోత , బైరాన్ పల్లి ఘటన , రజాకార్ల అత్యాచారాలు , ఆపరేషన్ పోలో వంటి పోరాట ఘట్టాలను వర్ణించే ఫొటోలను ప్రదర్శిస్తున్నారు. **NSD**

**OPERATION SADBHAV:** భారీ తుఫాను యాగీ కారణంగా నష్టపోయిన మయన్మార్ , లావోస్, వియత్నాం దేశాలకు ఆపరేషన్ సద్భావ్ పేరిట తక్షణ సాయం కింద 45 టన్నుల సామాగ్రిని భారత్ తరఫున పంపినట్లు విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్. జైశంకర్ తెలిపారు. ఆసియాలోనే అత్యంత శక్తిమంతమైన యాగీ తూఫాన్ కారణంగా భారీ వరదలు వచ్చి ఈ దేశాల్లో ప్రజలు తీవ్రమైన ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ఆహార ధాన్యాలు, దుస్తులు, మందులతో సహా పది టన్నుల సహాయాన్ని మయన్మార్ కి భారత నౌకాదళ నౌక INS Satpuraలో పంపారని చెప్పారు . భారత వైమానిక దళానికి చెందిన సైనిక రవాణా విమానం వియత్నాం కి 35 టన్నులు, లావోస్ కి 10 టన్నుల సహాయ సామాగ్రి తీసుకువెళ్లిందని ఆయన చెప్పారు. జనరేటర్లు, నీటి శుద్ధి యంత్రాలు, దోమ తెరలు, పారిశుధ్య పదార్థాలు, రగ్గులు, దుప్పట్లు, స్లీపింగ్ బ్యాగులు మొదలైనవి ఈ సహాయ సామాగ్రిలో ఉన్నాయి. ఈ దేశాలకు మానవతా సహాయం అందించిన తొలి దేశాల్లో మన దేశం ఉందని ఆకాశవాణి విలేఖరి తెలియచేశారు. యాక్ట్ ఈస్ట్ విధానంలో భాగంగా భారత్ ఆసియాన్ ప్రాంతంలో చేపట్టే సహాయ చర్యల్లో **ఆపరేషన్ సద్భావ్** ముఖ్యమైన భాగం. **NSD**

**IMD:** పశ్చిమ బెంగాల్ లో గంగా పరీవాహక ప్రాంతాల్లో వాయుగుండం కారణంగా ఈరోజు బిహార్, జార్ఖండ్, ఒడిశా, ఛత్తీస్ గఢ్ లో అక్కడక్కడా అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలియచేసింది. ఈ వాయుగుండం పశ్చిమ వాయువ్య దిశగా గంటకు అయిదు కిలోమీటర్ల వేగంతో గత ఆరు గంటలుగా ముందుకి సాగుతోందని, రానున్న 24 గంటల్లో బలహీనపడి జార్ఖండ్ , ఛత్తీస్ గఢ్ లో వైపు సాగుతుందని వాతావరణ శాఖ తెలిపింది. **NSD**

**MILAD-UN-NABI:** ఈరోజు మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేశారు. మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజును పండుగగా జరుపుకుంటారు . ఈ సందర్భంగా ఒక సందేశం ఇస్తూ రాష్ట్రపతి ... ప్రేమ, సౌభ్రాతృత్వం, భావనలను మరింత పటిష్టం చేసేలాగా మహమ్మద్ ప్రవక్త అందరికీ స్ఫూర్తిని ఇచ్చారని , సమాజంలో సమానత్వం , సామరస్యం సాధించాలని ఇతరుల పట్ల కరుణా భావంతో ఉండి మానవాళికి సేవ చేయాలని ఆయన ప్రవచించారని చెప్పారు . పవిత్ర ఖురాన్ ప్రాతిపదికగా పాఠాలు నేర్చుకుని శాంతియుత సమాజం కోసం ప్రజలు కృత నిశ్చయంతో పని చేయాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా మిలాద్ ఉన్ నబి శుభాకాంక్షలు తెలియచేశారు. సర్వదా సమైక్యత, సామరస్యం ఉండాలని, అందరికీ సౌభాగ్యం లభించాలని అన్నారు. **NSD**

**HOCKEY ASIAN CHAMPIONSHIP:** చైనాలోని హులున్ బుయర్ లో జరుగుతున్న ఏషియన్

ఛాంపియన్స్ ట్రోఫీ హాకీ 2024 సెమీఫైనల్ మ్యాచ్లో భారత్ ఈరోజు సౌత్ కొరియాతో తలపడుతుంది . భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం మూడు గంటల 30 నిమిషాలకు ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది . ఇంతవరకు ఈ టోర్నమెంట్ లో అజేయంగా నిలిచిన భారత జట్టు .. చైనాను 3-0, జపాన్ ను 5-1 మలేషియాను 8-1, కొరియాను 3-1, పాకిస్తాన్ 2-1 గోల్స్ తేడాతో భారత జట్టు ఓడించింది. **NSD**

**DAY PM GUJRAT :** Prime Minister Narendra Modi today said that 140 crore Indians are working with the resolution to make India become one of the top three economies of the world. Prime Minister said this at the inaugural remarks of the 4th Global Renewable Energy Investor’s Meet and Expo (RE-INVEST) at Mahatma Mandir, Gandhinagar. Speaking at the event, Prime Minister Modi said, Our current action plan is to make India develop by 2047. He added, the trailer of our plan is visible in the decisions taken in the first 100 days of our third term. Prime Minister Narendra Modi will inaugurate the fourth RE Invest Global Industrial Meet at Mahatma Mandir in Gandhinagar today. Mr Modi will also flag off the second phase of Ahmedabad Metro connecting Ahmedabad to Gandhinagar and GIFT City. Prime Minister will also interact with the beneficiaries of PM Suryaghar Muft Bijali Yojana today. Later in the day, Mr Modi is scheduled to inaugurate and lay the foundation stone for various projects worth over 8 thousand crore rupees which include country’s first Vande Bharat Metro train between Ahmedabad and Bhuj. The 4th RE-INVEST Global Renewable Energy Meet & Expo has been organized by the Union Ministry of New and Renewable Energy (MNRE). The meet will highlight India’s impressive progress in renewable energy manufacturing and deployment. Union Minister for New and Renewable Energy Pralhad Joshi and Gujarat Chief Minister Bhupendra Patel will be present at the inaugural session.

**PM SOMANATH TRUST :** Prime Minister Narendra Modi chaired a meeting of Shri Somnath Trust in Gandhinagar yesterday. On his X account, Mr Modi mentioned that he reviewed ways to enhance the experience for pilgrims and further improve the various facilities.Earlier in the day, Mr Modi reached his home state Gujarat on a two-day visit during which he will participate in a series of inaugurations and meetings.

**J&K – CAMPAIGN:** The campaigning for the first phase of assembly elections in Jammu and Kashmir will end today. Twenty-four assembly constituencies spread over 7 districts will go to polls in this phase on the 18$^{th}$ of this month. These districts are Doda, Kishtwar, Ramban, Anantnag, Pulwama, Kulgam and Shopian. The polling for second and third phase will be held on September 25th and October 1. Counting of votes will be taken up on October 8. Jammu and Kashmir Assembly has 90 seats, including 74 general seats, seven reserved for Scheduled Castes, and nine for Scheduled Tribes. Campaigning is in full swing for the first phase of assembly elections in Jammu and Kashmir. Senior BJP leader and Union Home Minister Amit Shah will address three rallies today at Ramban, Kishtwar and Padder areas of the Chenab Valley. Eight Assembly Constituencies of the Chenab Valley in Jammu division are going to polls in the first phase. Election campaign has also picked up pace for single-phase assembly polls in Haryana. Voting for the 90-member state assembly will be held on the 5th of October. Interacting with the media in Karnal yesterday, Haryana Election Incharge and BJP leader Dharmendra Pradhan said, the BJP government in the state worked in the interest of farmers, women, and youth during the last ten years.

**OPERATION SADBHAV:** India has launched Operation Sadbhav to provide humanitarian assistance to typhoon Yagi-affected countries - Myanmar, Laos and Vietnam. India sent urgent relief materials

to Myanmar, Laos and Vietnam to assist them in dealing with the impact of the major typhoon. These countries are reeling under massive floods after Asia's most powerful storm this year hit the three countries. External Affairs Minister S. Jaishankar said, 10 tonnes of aid including dry ration, clothing and medicines were dispatched to Myanmar onboard Indian naval ship INS Satpura. A military transport aircraft of the Indian Air Force is carrying 35 tonnes of aid to Vietnam and 10 tonnes of relief materials to Laos. These include genset, water purification items, hygiene supplies, mosquito nets, blankets and sleeping bags. Our correspondent reports that India has been among the first responders in providing Humanitarian Assistance and Disaster Relief to impacted countries. Operation Sadbhav is part of India’s broader effort to contribute to HADR within the ASEAN region, in line with its ‘Act East Policy’.

**IMD :**India Meteorological Department (IMD) has forecast very heavy rainfall at isolated places over Bihar, Jharkhand, Odisha and Chhattisgarh today due to deep depression over Gangetic West Bengal. Met department said the deep depression moved west-northwestward with a speed of five kilometres per hour during the past six hours. It is likely to weaken into a depression and move north westwards across Jharkhand and Chattisgarh during the next 48 hours.

**MILAD-UN-NABI:** Eid Milad-un-Nabi, the birthday of Prophet Muhammad, is being celebrated with religious fervour in various parts of the country today. "Milad Mehfils" and "Seerat Conferences" will be held highlighting the life and teachings of Prophet Muhammad. Milad processions are also being organised to mark the occasion. President Droupadi Murmu has extended her greetings to the citizens, especially Muslim community, on the occasion of Milad un Nabi. The birthday of Prophet Muhammad is celebrated as Milad-un-Nabi.

**HOCKEY ASIAN CHAMPIONSHIP:** India will face South Korea at the Asian Champions Trophy 2024 semifinal in Hulunbuir, China today. The match will start at 3:30 PM IST. India is the only unbeaten team in the tournament. Having defeated China 3-0, Japan 5-1, Malaysia 8-1, Korea 3-1 and Pakistan 2-1, the reigning Asian Games Gold medallist is upbeat ahead of the Korea clash.